# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక


సంపుటి : 02 సంచిక : 13 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శుక్రవారం.05 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4

















# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 13 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శుక్రవారం.05 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



**రిపోర్టర్లు కావలెను**

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

**నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి**


# విద్యా విజేతుసి.పీ. రెడ్డి

## రూపురవ్వంత ! ఆశయం కొండంత ! అదే ఆయన మహోన్నత

**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 4:**

సి.పీ. రెడ్డి రెండు అక్షరాలే
కానీ వేల కుటుంబాల ఆనంద శిఖరం
భవిష్యత్తుకు భరోసా.
జ్ఞానాన్ని పంచడమే ఆయన పయనం.
ప్రతీ అడుగులో విశ్వాసం, ప్రతీ లక్ష్యంలో కర్తవ్యబద్ధత,
ప్రతీ క్లిష్ట సమస్యనైనా అవలీలగా పరిష్కరించే చాకచక్యం
అన్నీ ఆయన నాయకత్వపు ప్రత్యేకతలు.
విద్యకు వసంతయసి.పీ. రెడ్డి
తెలుగునాటి విద్యా గగనంలో ఆయన శకం
ఒక ప్రత్యేక అధ్యాయం.
ఎదిగే వృక్షానికి వేర్లు ఎంత బలంగా ఉండాలో,
ఎదిగే సమాజానికి విద్య అంత బలంగా ఉండాలి.
ఆ వేర్లను లోతుగా, విస్తృతంగా, శక్తివంతంగా
పెంచిన విద్యా-తపస్వి
సి.పీ. రెడ్డి గారు.
ఆయన విద్యాసేవ
ఒక వృత్తి కాదు
ఒక వ్రతం. ఒక యజ్ఞం. ఒక జ్ఞానదీప దీక్ష.
తెలంగాణ నేలపై విద్యకు కొత్త నిర్వచనం ఇచ్చిన
ఆరు అక్షరాలు"సి.పీ."
అవి పేరుకి సంక్షిప్తం కాదు
తెలుగు విద్యా సమృద్ధికి సంకల్పగీతం.
జ్ఞానయజ్ఞానికి జ్యోతి వెలిగించిన విద్యావీరుడు
రూపురవ్వంత శరీరం
ఆశయం కొండంత జ్ఞానం
అదే ఆయన వ్యక్తిత్వ మహిమ.
విద్యార్థిలో కేవలం విద్యార్థినే కాదు
ఒక భవిష్యత్తు చూస్తాడు.
భవిష్యత్తులో ఉద్యోగం కాదు
ఒక సమాజం చూస్తాడు.
ఆ సమాజాన్ని వెలిగించడానికి
తన జీవితాన్నే జ్యోతిగా మార్చుకున్నాడు.
వేమన పలికిన
"పని చేయువానికి పాడెదే పాడు లేదు"
అనే నిజాన్ని ప్రతిదినం ఆచరణలో నిలబెట్టిన
నాయకుడు ఆయనే.
కళాశాల నుంచి విశ్వవిద్యాలయ శిఖరం
వరకుఒక వ్యక్తి విజన్
వరంగల్ నేలపై నాటిన చిన్న చిగురు
ఈరోజు విశ్వవిద్యాలయాల అరణ్యంగా వికసించింది.
ఇది కేవలం నిర్మాణం కాదు
ఒక మహానేత పురాణప్రాయ సంకల్పం.
పగలంతా విద్యార్థుల మధ్య నవ్వులు పంచుతూ,
రాత్రినంతా వారి భవిష్యత్తును రూపకల్పన చేస్తూ
గురువుగా కాదు,
పితృస్నేహంతో నిలిచే ఆప్తమిత్రుడు.
ఆయన గది ఎప్పుడూ తెరిచి ఉంటుంది.
ఆయన మనసు ఎప్పుడూ అలసిపోదు.
ఆయన ఆశయం ఎప్పుడూ తగ్గిపోదు.
చైతన్య విద్యా కుసుమాలుప్రపంచానికే వెలుగులు
ఈరోజు
ప్రభుత్వ శాఖల్లో,
దేశ ప్రముఖ సంస్థల్లో,
అంతర్జాతీయ వేదికల్లో,
సామాజిక సేవల్లోే
వేలాదిగా వెలుగుతున్న ప్రతిభావంతులు
వారి వెనక ఉన్న ఒకే మూలాధారయ
సి.పీ. రెడ్డి చూపిన నీతి, నడవడి, క్రమశిక్షణ.
వారి విజయోత్సవాల్లో
ఆయన చెమట చుక్కలు మంగళఘంటల్లా వినిపిస్తాయి.
ఆయన నిశ్శబ్ద యజ్ఞమే
వారి ప్రతిభకు మూలాధారం.
సి.పీ.ఒక పేరు కాదు, ఒక దిక్సూచి
విద్యార్థుల మనసుల్లో ఆయనే
ఒక విలువ
ఒక వ్యవస్థ
ఒక నైతిక శక్తి.
నైపుణ్యానికి ప్రతిరూపం,
నైతికతకు ప్రతీక,
క్రమశిక్షణకు మార్గదర్శి,
జ్ఞానానికి జగద్గురు.
ఆధునిక చాణక్యుడు
అటువంటి ప్రతిభ గల యుగపురుషుడు.
ఆయన నీడలో వికసించిన ప్రతీ విద్యార్థి
ఒక చైతన్య కుసుమం,



ఒక తెలుగునాటి ప్రతాపం,
ఒక విద్యా జాతీయగీతం.
సలాం- విద్యా యుగనిర్మాత సి.పీ. రెడ్డి గారికి
కాలం మారొచ్చు,
తరం మారొచ్చు,
విద్యా రంగం రూపం మారొచ్చు%ౌ
కానీ
సి.పీ. రెడ్డి అనే పేరు
తెలుగు జ్ఞానగగనంలో
శాశ్వత నక్షత్రంలా మెరవడమే.
విద్యకు వసంతం,
విద్యార్థులకు ఆశ్రయం,
తల్లిదండ్రులకు భరోసా,
సమాజానికి మార్గదర్శి.
తెలుగునాటి తరఫున
యుగనిర్మాత సి.పీ. రెడ్డి గారికి
అభివందనాలు, నమస్సుమాంజలి.

## గురువారం ఆదిలాబాద్లో సీఎం రేవంత్ పర్యటన



**అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఆదిలాబాద్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రూ.500 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని మాట్లాడతారు. కాగా జిల్లాకు ఎయిర్పోర్టుపై ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. సీఎం పర్యటన నేపథ్యంలో 700 మంది పోలీసులతో పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు.

## ప్రసారభారతి చైర్మన్ రాజీనామా

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : ప్రసారభారతి బోర్డు చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ తన పదవికి రాజీనామా చేశారు. ప్రసారభారతి చట్టంలోని సెక్షన్ 7 (6) ప్రకారం ఆయన రాజీనామాను కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆమోదించింది. సెహగల్ 1988 బ్యాచ్‌కి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన వారు. గత సంవత్సరం మార్చి 16న ఆయనను ప్రసారభారతి బోర్డు చైర్మెన్ గా ప్రభుత్వం నియమించింది. సెహగల్‌కు 35 సంవత్సరాల సుదీర్ఘ నాయకత్వ అనుభవం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అనేక కీలక విభాగాలకు ఆయన నేతృత్వం వహించారు. పరిపాలన, విధాన సంస్కరణల్లో తనదైన ముద్ర వేశారు. మీడియా, ప్రజా సంబంధాలు, సాధారణ పరిపాలన, ఫైనాన్స్, శాంతి భద్రతలు, పరిశ్రమ, భూ యాజమాన్యం, హోం వ్యవహారాలు వంటి అనేక రంగాలలో ఆయనకు అపారమైన అనుభవం ఉంది. 2023 జూలైలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శిగా ఆయన పదవీ విరమణ చేశారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, దివ్యాంగుల కోసం, ఇంద్రధనస్సులా 7 వరాలను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

1. ఇప్పటివరకు మహిళలకు మాత్రమే అందుతున్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని దివ్యాంగులకు కల్పిస్తాం.

2. స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్స్-పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తాం

3. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్.సి.ఎస్ టి బి.సి మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తాం.

4. SAAPద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు.

5. బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తాం.



6. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజ్‌తో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తాం. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తాం.

7. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు చేస్తాం

## పల్నాడు రేపు చిలకలూరిపేటలో డిప్యూటీ సీఎం పర్యటన.


ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4 శారదా జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కు హాజరుకానున్న డిప్యూటీ సీఎం పవన్. శారదా హైస్కూలు నందు ఉపముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షణలో విద్యాశాఖ ఉన్నతాధికారులు. ఘన స్వాగతం పలికేందుకు కూటమి నేతల ముమ్మర ఏర్పాట్లు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్న అధికారులు. ఏర్పాట్లు పరిశీలించిన పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, ఆర్డీవో మధులత.









## నైనికను అభినందించిన సెయింట్ మేరీస్ స్కూల్ యజమాన్యం


**మొక్కలను నాటుతూ ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపుతున్న నైనిక రజువా**



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ప్రకృతి హరితదీక్ష చేపట్టి... మొక్కలను నాటుతూ ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపుతున్న స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని నైనిక రజువాను స్కూల్ యాజమాన్యం అభినందించింది. గురువారం ఉదయం ప్రేయర్ మీటింగ్ సమయంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ రూబీ జ్ఞాపికను అందించి నైనికను అభినందించడంతోపాటు ఆమె తల్లిదండ్రులు దశరథ్ రజువా, ఝాన్సీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంఈవో ప్రభుదయాళ్ పంపించిన ప్రోత్సాహక బహుమతిని సిస్టర్ రూబీ చేతులమీదుగా ప్రదానం చేశారు. అనంతరం సిస్టర్ రూబీ మాట్లాడుతూ సింగరేణియన్, మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీచే ప్రశంసలు అందుకున్న ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కె.ఎన్.రాజశేఖర్ వద్ద హరిత దీక్ష చేపట్టిన నైనిక రజువా ఇటీవల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌తోపాటు డాక్టర్ మన్మోహన్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలోనూ, కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలలో బహుమతి ప్రధానోత్సవం కి ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి సంస్థ సి ఎం డి బలరాం నాయక్ ఐఆర్ఎస్ ప్రశంసలు అందుకున్న నైనిక రజువా మొక్కల ప్రాముఖ్యతను చాటుతూ మనం చెట్లని కాపాడక పోతే ఇలా మొక్కలని వీపున మోయవలసి వస్తది అని తెలియచేస్తూ తను మొక్కను వీపున మోస్తూ చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుందని కొనియాడారు. తన ద్వారా మరికొంతమంది స్ఫూర్తి పొంది మొక్కలు నాటుతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ నైనిక ఇదే విధంగా మొక్కలు నాటడం, సంరక్షించడంతోపాటు అందరికీ ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్ తరాలకు మొక్కల పెంపకాన్ని తెలియజేయాలని సిస్టర్ రూబీ ఆకాంక్షి,చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెచ్ఎం నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 9న కలెక్టరేట్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 04**

33 జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గత నెలలోనే టెండర్లు ఆహ్వానించింది. మాజీ ప్రధానమంత్రి సోనియా గాంధీ, పుట్టిన రోజు డిసెంబర్ 9న సచివాలయంలో ఏర్పాటు చేసిన విగ్రహం నమూనా లోనే ఈ విగ్రహాలు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. 10 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్‌మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠంతో కలిపి మొత్తం 16 అడుగుల ఎత్తు ఉండనుంది. ఒక్కో దానికి ?17.5 లక్షల చొప్పున ఖర్చు కానుండగా, 33 జిల్లాలకు ?5.77 కోట్లు అవుతుంది. తెలంగాణ తల్లి విగ్రహాలు ప్రారంభానికి బి సిద్ధమయ్యాయి. గత ఐదారు నెలలుగా విగ్రహాల ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా నడుస్తుండగా చివరి దశకు చేరాయి. రాష్ట్ర సంస్కృతిక చిన్నమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గత ఏడాది డిసెంబర్ 9న రాజధాని హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలోనే 33 జిల్లా లోని కలెక్టర్ ఆవరణలోను ఈ నెల 9న తెలంగాణ తల్లి దినోత్సవ సందర్భంగా ఈ విగ్రహాలను ఆవిష్కరించా లని నిర్ణయించారు.

## మంత్రి నారా లోకేష్ పార్వతీపురం మన్యం జిల్లా పర్యటన వివరాలు.



**పార్వతీపురం జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

04-12-2025 : సాయంత్రం 03.00 విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు. విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గం ద్వారా రాత్రి 7.00 గంటలకు పాలకొండ నియోజకవర్గం భామిని గ్రామానికి చేరుకుంటారు.రాత్రి 07.00 - 08.00 గంటల వరకు అలికాం-బత్తిలి రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన వేదికలో నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. రాత్రి 08.00 - 09.30 గంటల వరకు పాలకొండ నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొంటారు.

05- 12- 2025 ఉదయం 10.30 - 01.30 గంటల వరకు భామిని ఆదర్శ పాఠశాలలో జరగనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొంటారు.లి

# గొర్రెల చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠా అరెస్టు






**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులతో పాటు వీరికి సహకరించిన మరో నిందితుడిని గీసుగొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు సుమారు 1,60,000 (లక్ష అరవై వేల రూపాయలను) రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు:

1.బాదవత్ సాయి చరణ్ ఆలియాస్ సిద్దు, వయస్సు 19, ముగ్దుంపురం, నర్సంపేట, వరంగల్ జిల్లా,

2.యం.డి గౌస్ పాషా, వయస్సు 18, పోచమ్మమైదాన్, వరంగల్.

3. కోట విశ్వతేజ, వయస్సు 18, కాశీబుగ్గ, వరంగల్.

4. రాయపురం సాయి, వయస్సు 23, ఇల్లందు, వర్ధన్నపేట, వరంగల్ జిల్లా.

5. అంగడి వెంకన్న, వయస్సు 45, ఇల్లందు, వర్ధన్నపేట, వరంగల్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

అరెస్టు సంబంధించి మామూనూర్ ఏసీపీ వెంకటేశ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుల మధ్య గతంలో పరిచయం వుండడంతో వీరికి వచ్చే అదాయం వీరూ చేసే జల్సాలకు సరిపోకపోవడం వలన నిందితులందరు కలసి గతంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడటంతో పాటు ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడటంతో పోలీసులు అరెస్టు చేసిన పలుమార్లు జైలుకు తరలించడం జరిగింది. నిందితులందరు జైలు నుండి విడుదల అయిన అనంతరం వారిలో ఎలాంటి మార్పు రాకపోగా, ఇండ్లల్లో చోరీలకు పాల్పడం ద్వారా పోలీసులకు చిక్కడం జరుగుతోందిని భావించి నిందితులు తమ పంథాను మార్చుకోని గ్రామాల్లో వుండే గొర్రెలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించ వచ్చుని నిందితులు నిశ్చయించుకుని నిందితులు అనుకున్న ప్రకారం ముందుగా గ్రామాల్లో రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో సెల్ఫ్ డ్రైవ్ కారులను కిరాయికి తీసుకొని ఆ కార్లల్లో వచ్చి తాము ముందుగా అనుకున్న ప్రాంతానికి వెళ్ళి అక్కడ వున్న గొర్రెలను దొంగిలించి కారులోకి ఎక్కించుకోని అక్కడి నుండి తప్పించుకోని పారిపోయేవారు. చోరీ చేసిన గొర్రెలను నిందితులు వర్ధన్న పేట ప్రాంతానికి చెందిన మాంస వ్యాపారం చేసే అంగడి వెంకన్నకు విక్రయించే వారు. నిందితులు ఇదే తరహాలో నాలుగు (4) గొర్రెల దొంగతనాలు పాల్పడ్డారు. ఇందులో గీసుగొండ, మామూనూర్, మిల్స్ కాలనీ, మడికొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పాల్పడ్డారు. అంతేకాక గీసుకొండ పరిధిలో కొమ్మాల గ్రామ శివారులో ఇంట్లో ఎవరూ లేని ది గమనించి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న రూ:1,05,000/- దొంగిలించారు అంతేకాక మామునూరు పరిధిలో నీ బొల్లికుంట గ్రామంలో రాత్రి వేళలో ఇండ్లలలో ఎవరూ లేనిది గమనించి రెండు ఇలా తాళాలు పగలగొట్టి కొంత డబ్బులను దొంగిలించినారు.

గీసుకొండ పరిధిలో జరిగిన చోరీలపై ఫిర్యాదులు రావడంతో కేసులు నమోదు చేసుకున్న గీసుగొండ పోలీసులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని దర్యాప్తు చేపట్టి పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా గీసుగొండ పోలీసులు ఈ రోజు ఉదయం ఉకల్ హవేళి క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమాస్పదంగా వస్తున్న రెండు కార్లను పోలీసులు అపివేసి కార్లలో తనిఖీ చేయగా కార్లలో గొర్రెల మలంతో పాటు, వాటి జుట్టు కారులో గుర్తించి పోలీసులు కారులో ప్రయాణిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు గొర్రెలను చోరీలకు పాల్పడి వాటిని విక్రయించేవారమని నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించి అలా అమ్మగా వచ్చిన డబ్బు ఇదేనని నేరానికి పాల్పడగ వచ్చిన డబ్బులను పోలీసులు స్వాధీనపరచుకొని వారిని పోలీసులు నుంచి అరెస్ట్ చేయడం జరిగింది.

నిందితులను పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన గీసుగొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్, ఎస్.ఐ కె. కుమార్, కానిస్టేబుళ్ళు విజయ్, అరవింద్, సాయి, హరి, రజని కుమార్ మరియు ఇతర సహకరించిన సిబ్బందిని మామూనూర్ ఏసీపీ అభినందిస్తూ తగిన శాఖపరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలియజేశారు

గొర్రెల చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠా అరెస్టు

గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులతో పాటు వీరికి సహకరించిన మరో నిందితుడిని గీసుగొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు సుమారు 1,60,000 (లక్ష అరవై వేల రూపాయలను) రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు:

1.బాదవత్ సాయి చరణ్ ఆలియాస్ సిద్దు, వయస్సు 19, ముగ్దుంపురం, నర్సంపేట, వరంగల్ జిల్లా,

2.యం.డి గౌస్ పాషా, వయస్సు 18, పోచమ్మమైదాన్, వరంగల్.

3. కోట విశ్వతేజ, వయస్సు 18, కాశీబుగ్గ, వరంగల్.

4. రాయపురం సాయి, వయస్సు 23, ఇల్లందు, వర్ధన్నపేట, వరంగల్ జిల్లా.

5. అంగడి వెంకన్న, వయస్సు 45, ఇల్లందు, వర్ధన్నపేట, వరంగల్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

అరెస్టు సంబంధించి మామూనూర్ ఏసీపీ వెంకటేశ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుల మధ్య గతంలో పరిచయం వుండడంతో వీరికి వచ్చే అదాయం వీరూ చేసే జల్సాలకు సరిపోకపోవడం వలన నిందితులందరు కలసి గతంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడటంతో పాటు ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడటంతో పోలీసులు అరెస్టు చేసిన పలుమార్లు జైలుకు తరలించడం జరిగింది. నిందితులందరు జైలు నుండి విడుదల అయిన అనంతరం వారిలో ఎలాంటి మార్పు రాకపోగా, ఇండ్లల్లో చోరీలకు పాల్పడం ద్వారా పోలీసులకు చిక్కడం జరుగుతోందిని భావించి నిందితులు తమ పంథాను మార్చుకోని గ్రామాల్లో వుండే గొర్రెలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించ వచ్చుని నిందితులు నిశ్చయించుకుని నిందితులు అనుకున్న ప్రకారం ముందుగా గ్రామాల్లో రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో సెల్ఫ్ డ్రైవ్ కారులను కిరాయికి తీసుకొని ఆ కార్లల్లో వచ్చి తాము ముందుగా అనుకున్న ప్రాంతానికి వెళ్ళి అక్కడ వున్న గొర్రెలను దొంగిలించి కారులోకి ఎక్కించుకోని అక్కడి నుండి తప్పించుకోని పారిపోయేవారు. చోరీ చేసిన గొర్రెలను నిందితులు వర్ధన్న పేట ప్రాంతానికి చెందిన మాంస వ్యాపారం చేసే అంగడి వెంకన్నకు విక్రయించే వారు. నిందితులు ఇదే తరహాలో నాలుగు (4) గొర్రెల దొంగతనాలు పాల్పడ్డారు. ఇందులో గీసుగొండ, మామూనూర్, మిల్స్ కాలనీ, మడికొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పాల్పడ్డారు. అంతేకాక గీసుకొండ పరిధిలో కొమ్మాల గ్రామ శివారులో ఇంట్లో ఎవరూ లేని ది గమనించి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న రూ:1,05,000/- దొంగిలించారు అంతేకాక మామునూరు పరిధిలో నీ బొల్లికుంట గ్రామంలో రాత్రి వేళలో ఇండ్లలలో ఎవరూ లేనిది గమనించి రెండు ఇలా తాళాలు పగలగొట్టి కొంత డబ్బులను దొంగిలించినారు.

గీసుకొండ పరిధిలో జరిగిన చోరీలపై ఫిర్యాదులు రావడంతో కేసులు నమోదు చేసుకున్న గీసుగొండ పోలీసులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని దర్యాప్తు చేపట్టి పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా గీసుగొండ పోలీసులు ఈ రోజు ఉదయం ఉకల్ హవేళి క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమాస్పదంగా వస్తున్న రెండు కార్లను పోలీసులు అపివేసి కార్లలో తనిఖీ చేయగా కార్లలో గొర్రెల మలంతో పాటు, వాటి జుట్టు కారులో గుర్తించి పోలీసులు కారులో ప్రయాణిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు గొర్రెలను చోరీలకు పాల్పడి వాటిని విక్రయించేవారమని నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించి అలా అమ్మగా వచ్చిన డబ్బు ఇదేనని నేరానికి పాల్పడగ వచ్చిన డబ్బులను పోలీసులు స్వాధీనపరచుకొని వారిని పోలీసులు నుంచి అరెస్ట్ చేయడం జరిగింది.

నిందితులను పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన గీసుగొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్, ఎస్.ఐ కె. కుమార్, కానిస్టేబుళ్ళు విజయ్, అరవింద్, సాయి, హరి, రజని కుమార్ మరియు ఇతర సహకరించిన సిబ్బందిని మామూనూర్ ఏసీపీ అభినందిస్తూ తగిన శాఖపరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలియజేశారు

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అదాని గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదాని భేటీ.



**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అదాని గ్రూపు చేపట్టిన మౌళిక సదుపాయాల ప్రాజెక్టులు, రానున్న రోజుల్లో పెట్టబోయే పెట్టుబడులపై సమావేశంలో చర్చ.

## బైక్ ని ఢీకొన్న బస్సు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

శింగరాయకొండ: శింగరాయకొండ బాలాజీ నగర్ జంక్షన్ దగ్గర శింగరాయకొండ నుంచి కందుకూరుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు మోటార్ బైక్ ని ఢీ కొట్టింది. ఈ క్రమంలో మోటారు బైకు బస్సు ముందు టైర్ కింద పడింది. మోటార్ బైక్ మీద ఉన్న ఉలవపాడు మండలం చాకిచెర్ల పట్టపూ పాలెంకి చెందిన సున్నపు గిరి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. ఎస్సై బి మహేంద్ర వెంటనే ఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించారు.

## నంద తండా సర్పంచ్ అభ్యర్థి ధారావత్ లక్ష్మీ కు సంపూర్ణ మద్దతు :తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల వీరనారాయణ





**నివాస్ న్యూస్ చుంచుపల్లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజక వర్గంలోనీ చుంచుపల్లి మండలం నంద తండా సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ లక్ష్మి బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నంద తండాను కొత్త కోణంలో అభివృద్ధి చేసి చూపిస్తానని, ప్రజల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల నిర్మాణము డ్రైనేజీ నిర్మాణము, పంచాయతీ భవనాల నిర్మాణ లకు కృషి చేస్తానని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేస్తానని ప్రమాణ పూర్తిగా హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల వీరనారాయణ మాట్లాడుతూ.. సర్పంచ్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతును ఇస్తూ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.

జిల్లా కార్యదర్శి బొడ్డు యేసు బాబు, జిల్లా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కె. చంద్ర శేఖర్ తదితరులు నంద తండా సర్పంచ్ అభ్యర్థి లక్ష్మి గెలుపు కోసం కృషి చేస్తున్నమని ప్రకటించారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటన!

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4-5 తేదీల్లో భారత్ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలోపేతమవు తుందని అధికారిక సమాచారం. 2025 డిసెంబర్ 3న రష్యా పార్లమెంట్‌లోని లోయర్ హౌస్ రికర్సిప్రొకల్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ లాజిస్టిక్ సపోర్ట్ ఒప్పందాన్ని ఆమోదించడంతో ఈ సహకారం కొత్త దిశలో అడుగుపెట్టింది. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాల సైనిక బలగాలు, నౌకలు, విమానాల మధ్య లాజిస్టిక్ మద్దతు, ట్రూప్స్ ఎక్స్ఛేంజ్ సులభతరమవు తాయి. ప్రధాని నరేంద్ర మోదీతో పుతిన్ డిసెంబర్ 5న జరిగే చర్చల్లో S-400 మిస్సైల్ సిస్టమ్‌ల అదనపు డెలివరీలు, Su-57 స్టెల్త్ ఫైటర్ జెట్‌ల కొనుగోళ్లు, S-500 అడ్వాన్స్‌డ్ ఎయిర్ డిఫెన్స్ షీల్డ్ వంటి అంశాలు చర్చనీయాంశాల్లో ఉన్నాయి.

2018లో $5.4 బిలియన్ విలువైన S-400 ఒప్పందంలో ఇప్పటివరకు మూడు స్క్వాడ్రన్‌లు డెలివరీ అయ్యాయి. మిగిలిన రెండు స్క్వాడ్రన్‌ల డెలివరీని వేగవంతం చేయాలని భారత్ డిమాండ్ చేస్తోంది. 2025 మే నెలలో పాకిస్తాన్‌పై భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సింధూర్' సమయంలో S-400 వ్యవస్థ ప్రభావవంతంగా పనిచేసిందని భారత డిఫెన్స్ సెక్రటరీ రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు.

Su-57 ఫైటర్ జెట్‌లపై చర్చలు జరుగుతున్నాయి. ఇది $35 మిలియన్ ధరతో అమెరికాకు చెందిన F-35 ఫైటర్ జెట్ కంటే తక్కువ ధరకు లభిస్తుంది. భారత్‌లోనే తయారీ, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌ను కోరుకుంటుంది. S-500 సిస్టమ్ భారత్ ఎయిర్ డిఫెన్స్‌ను మరింత బలోపే తం చేస్తుంది. ఇది బాలిస్టిక్ మిస్సైళ్లను సైతం గాల్లోనే పసిగట్టి మార్గమధ్యంలోనే ధ్వంసం చేయగలదు.

చారిత్రక నేపథ్యం

సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత (1991) భారత్-రష్యా మధ్య రక్షణ ఒప్పందాలు ఎక్కువగా జరిగాయి. భారతదేశ ఆయుధాల దిగుమతులలో 60%కు పైగా రష్యా నుంచే సరఫరా అవుతున్నాయి...

ఒప్పంధాలు-



Su-30 ఎం కె ఐ ఫైటర్ జెట్‌లుః 1996 లో 50 జెట్‌ల కొనుగోళ్లు, హెచ్ ఏ ఎల్లో 140 లైసెన్స్ ప్రొడక్షన్ ద్వారా భారత వాయుసేన బలోపేతం.

బ్రహ్మోస్ మిస్సైల్ః 1998 లో కీలక ఒప్పందం. భారత-రష్యా జాయింట్ వెంచర్, క్రూజ్ మిస్సైల్ ఉత్పత్తి ప్రారంభం. ఆధునిక రక్షణ వ్యవస్థలకు పునాది.

S-400 ట్రయుంఫ్ః 2018లో ఒప్పందం. 5 స్క్వాడ్రన్‌లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. $5.4 బిలియన్, పాక్‌తో జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో ప్రభావవంతంగా పనిచేసింది.


# మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



కాగజ్నగర్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4

పెంచికల్ పేట్ మండలానికి చెందిన మాజీ సర్పంచ్ గణపతి, కొండపల్లి గ్రామానికి చెందిన రౌతు వెంకటి దరోగపల్లి దగ్గర ప్రమాదవశాత్తు బైక్ నుంచి పడిపోగా,పెంచికల్ పేట్ వెళ్తున్న కోనేరు కోనప్ప స్పందించి దగ్గర ఉండి వాళ్ళని చికిత్స కోసం ఆటోలో కాగజ్ నగర్ ఆస్పత్రికి పంపించడం జరిగింది..

## మక్తల్ లో.శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణ కేంద్రంలో రామాయణంలోని జాంబవంతునిచే ప్రతిష్ఠించిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం 6 గంటలకు పెద్దతేరు రథోత్సవం ఉంటుందని ఆలయ ధర్మకర్తలు, నిర్వహకులు తెలిపారు. ఇక్కడ స్వామివారి ముఖం పశ్చిమ దిశలో ఉంది. శుక్రవారం సాయంత్రం 6:30 గంటలకు పాలవుట్ల (పాల ఉట్టిని కొట్టడం) కార్యక్రమం ఉంటుందని కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మక్తల్ లో.అంజన్న జాతర భక్తుల సౌకర్యార్థం ఉచితంగా పూర్ణం రుబ్బే కార్యక్రమం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో గత 12 సంవత్సరాల నుండి పడమటి ఆంజనేయస్వామి జాతరకు వచ్చు భక్తుల ఇబ్బందుని గ్రహించి స్వామివారికి సమర్పించే నైవేద్యం కొరకు ఉచితంగా పూర్ణం రుబ్బే కార్యక్రమాన్ని కట్టా సురేష్ కుమార్ గ్రహించి పుష్కర కాలం(12)సంవత్సరాల క్రితం రెండు (2)గ్రాండ్లతో ప్రారంభించి ఆంజనేయస్వామి రథోత్సవం రోజున 7, 8 గ్రాండ్లను అందుబాటులో ఉంచారు. ఇట్టి కార్యక్రమాన్ని స్వర్గీయ శ్రీమతి శ్రీ కట్ట శారదమ్మ జయరాములు. జ్ఞాపకార్థం స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడం భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంది అని,ఇట్టి కార్యక్రమాన్ని ఈ సంవత్సరము 13వ సంవత్సరము కూడా ఆర్యవైశ్య సంఘము, యువజన సంఘము సభ్యుల సహకారంతో కొనసాగిస్తున్నామని వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సినియర్ నాయకులు కట్ట సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, ఆళ్లగడ్డ శ్రీనివాస్, రవి వాచ్మెన్, బిలకంటి జగదీష్, కొండ వెంకటేష్, ఏపూరి సత్యనారాయణ,కిరణ్, బిలకంటి శ్రీనివాస్, రంగనాథ్, కొత్త సుజిత్,వెంకటేష్ ,గురు స్వామి, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


## 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారతీయులను బహిష్కరించిన అమెరికా.

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4 ఈ ఏడాదిలోనే 3,258 మందిని వెనక్కి పంపినట్లు వెల్లడి. రాజ్యసభలో వివరాలు తెలిపిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్. బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి. 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది (2025) జనవరి నుంచి ఇప్పటివరకు 3,258 మందిని వెనక్కి వంపినట్లు తెలిపింది. ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మంత్రి అందించిన వివరాల ప్రకారం.. 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది (సుమారు 62.3 శాతం) సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని (37.6 శాతం) యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు వంపించారు. ఈ




బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)తో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు. ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.

## తెలంగాణలో అఖండ2 సినిమాకు టికెట్ రేట్స్ పెంచుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4

డిసెంబర్ 4న రాత్రి 8 గంటల షోకు పర్మిషన్.. టికెట్ రేట్ రూ.600 విడుదలైన రోజు నుండి 3 రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.50, మల్టీప్లెక్స్‌లో రూ.100 పెంచుకునేందుకు అనుమతిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ పెంచిన టికెట్ రేట్ల నుండి 20 శాతం మూవీ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కండిషన్ ఆ కండిషన్ ప్రకారం 20 శాతం అఖండ2 నిర్మాతలు మూవీ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కోసం ఇచ్చారా లేదా అనేది తేలాల్సి ఉంది.


## ప్రియుడి మృతి తట్టుకోలేక యువతి బలవన్మరణం

సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్

డిసెంబర్ 4 సిద్ధిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. ప్రేమించిన వ్యక్తి మృతి చెందాడని మనస్తాపంతో 18 ఏళ్ల ఆశని శ్రావణి అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. ఇంటర్ పూర్తిచేసి కూలీ పనులకు వెళ్తున్న శ్రావణికి, దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లికి చెందిన కుమ్మరి మహేష్ అలియాస్ రసీం బాబాతో పరిచయం ఏర్పడింది. ఇటీవల మహేష్ మృతిచెందడంతో మనస్తాపానికి గురైన శ్రావణి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.



## ఘంటసాల జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నా.




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4

తెలుగు సంగీత, సాహిత్య గొప్పదనాన్ని ఘంటసాల విశ్వవ్యాప్తం చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని 18 నెలలు జైలులో గడిపిన దేశభక్తుడు. అన్నమాచార్యుల తర్వాత శ్రీవారి సన్నిధిలో కీర్తనలు పాడిన ఘనత ఘంటసాలదే. ఘంటసాల స్వరం, సంగీతం ప్రతి తెలుగింటిలో మోగుతోంది. ఘంటసాల భగవద్గీత పారాయణం వినిపించని ఊరు లేదంటే అతిశయోక్తి కాదు : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎఇ

కారంపూడి : విద్యుత్ కనెక్షన్ కేటగిరీ మార్పు అంశంలో లంచం తీసుకుంటుండగా ఆ శాఖ ఎఇని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మండల కేంద్రమైన కారంపూడికి చెందిన వలి ఇంజనీరింగ్ వర్క్స్ షాపునకు కేటగిరీ 3 మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు మూడు నెలల నుండి తిప్పుకుంటూనే మీటర్ ఇవ్వకపోవడంతోపాటు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు మస్తాన్‌వలి ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో గురువారం ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహీందర్ ఆధ్వర్యంలో అధికారుల బృందం గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కారంపూడి విద్యుత్ శాఖ కార్యాలయంలో తనిఖీలు చేపట్టింది. రూ.25 వేలు లంచం తీసుకుంటున్న విద్యుత్ శాఖ ఎఇ కె.పెదమస్తాన్‌ను రెడ్‌హ్యాండెడ్ పట్టుకున్నట్లు మహీందర్ తెలిపారు. పెద్దమస్తాన్ గతంలో రాజుపాలెం, మాచవరం మండలాల్లోనూ పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఎవరైనా లంచం అడిగితే బాధితులు 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. దాడిలో ఏసీబీ సిఐలు నాగరాజు, మన్మథరావు, ఎస్‌ఐలు సతీష్‌బాబు, సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.


## అవకాశం ఇవ్వండి.... గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా..నంద తండా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జయరాం నాయక్

స్వచ్ఛంద సేవలో జయరాం నాయక్ ముందంజ

పార్టీకి అంకితభావంతో అనేక సేవలు

నివాస్ న్యూస్ చుంచుపల్లి

మండల పరిధిలోని నంద తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరఫున జయరాం నాయక్ పార్టీ ఆదేశాల మేరకు గ్రామస్తులు అండదండలతో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ఘట్టం ముగియటంతో నామినేషన్ల పరిశీలన అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా నందా తండా ప్రజలకు సుపరిచితుడునని,అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి అనేకమంది ప్రజలకు సహకారాలు అందించానని ,పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ పార్టీ విధేయతకు కట్టుబడి ఉన్నానని నందా తండ గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీచేస్తున్నానని ఆయన అంటూ , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందా తండా ఓటర్లు తమను ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని వర్గాలను కలుపుకొని గ్రామాన్ని మోడల్ గ్రామంగా



తీర్చిదిద్దానని , గతము నుండి తమ కుటుంబం రాజకీయాలలో ఉందని ,పదవులు ఉన్నా లేకున్నా అనేక సేవా కార్యక్రమాలు చేశానని ,నందా తండా గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ,నందా తండా ఓటర్లు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే రాష్ట్రములోనే గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతానని ఆయన అన్నారు.

## పడమటి అంజన్న జాతరలో స్వామి వారిని. దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే.



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో పడమటి అంజన్న జాతర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో కవిత, ధర్మకర్త ప్రాణేష్ చారి ఆయనకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం చిట్టెం రామ్మోహన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


## ఏడాదిలో సరికొత్త టోల్ వ్యవస్థ నితిన్ గడ్కరీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

ప్రస్తుత టోల్ వసూలు వ్యవస్థ ఏడాది లోపే కనుమరుగవుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇప్పటికే 10 చోట్ల ప్రవేశపెట్టిన సరికొత్త వ్యవస్థను త్వరలో దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు లోక్‌సభకు వెల్లడించారు. ఈ కొత్త విధానంలో ఉపగ్రహాల సాయంతో టోల్ విధించనున్నారు. వాహనాలు టోల్ గేట్ల వద్ద ఆగనవసరం లేకుండా ఆటోమేటిగ్గా రుసుము చెల్లిస్తూ వేగంగా కదలిపోవడానికి ఉపగ్రహాలు తోడ్పడతాయి.

## బిజ్వార్ లో ఘనంగా కొనసాగుతున్న అంజన్న స్వామి బ్రహ్మోత్సవాలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్ఠించిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు పౌర్ణమి సందర్భంగా ఆలయ పూజారి నరసింహ చారి జోషి,రవికుమార్ జోషి,నాగరాజ్ చారి జోషి,వేణుగోపాల చారి జోషిలచే స్వామివారికి,అభిషేకం, పుష్పాలంకరణ, తమలపాకుల సేవ,వస్త్రాలంకరణ,నైవేద్యం,మహా మంగళహారతి చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి భజన మండలచే అడుగుల భజన,చెక్కభజనతో ఆలయ ప్రాంగణమంతా అంజన్న నామస్మరణతో మారు మోగింది. తదనంతరం గ్రామ భక్తులు బురుజు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహేష్ గౌడ్,దొరోల్ల కృష్ణయ్య,గుడిసె రాజప్ప, రామచంద్రయ్య గౌడ్,బి.సుధాకర్ రెడ్డి,కుక్కలి వెంకటప్ప,పోలీస్ హన్మీ రెడ్డి,నిమ్మకాయల హనుమంతు,అశోక్ రెడ్డి తోపాటు గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 34 ఏళ్లుగా మా సమస్య

తాడేపల్లి : ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకుంటున్న ప్రభుత్వం 34 ఏళ్లు అపరిష్కృతంగా ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సంబరాలు చేసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి అన్నారు. న్యాయమైన తమ డిమాండ్ల సాధన కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రకాష్ నగర్ సెంటర్లో గురువారం భారీ నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన జరిగిన సభలో రమాదేవి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, మొండిగా వ్యవహరిస్తున్న యాజమాన్యాన్ని ఒప్పించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమ ద్వారా రూ.వేల కోట్లు కూడబెట్టుకున్న యాజమాన్యం అందులో 20 శాతాన్ని నష్టపరిహారం ఇవ్వటానికి వెనుకాడుతోందని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నా.. 170 మంది చనిపోయినా మానవత్వం లేనివిధంగా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని విమర్శించారు.

## 20 కి చేరిన చత్తీస్ ఘడ్ మృతుల సంఖ్య?



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

బీజాపూర్ దంత్యవాడ సమీపంలో ఉదయం నుంచి ఇప్పటివరకు ఎదురు కాల్పులు జరుగుతూనే ఉన్నాయి, 20 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తుంది,ఈ ఎన్కౌంటర్లో ఎక్కువ మంది మావోయిస్టులు మృతి చెందే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తుంది, ఉదయం ఐదుగురు ఎన్కౌంటర్లో మృతి చెందగా..

బుధవారం రాత్రి 8 గంటల సమయం వరకు 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లుగా పోలీసు అధికార వర్గాలు వెల్లడిం చాయి.భద్రతా దళాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ ఎన్కౌంటర్లో ఇప్పటికే ముగ్గురు జవాన్లు మృతి చెందారు.మరోవైపు.. ఇటీవల ఏపీలో హిడ్మాను ఎన్‌కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై తాజాగా మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది.

హిడ్మాది పూర్తిగా భూటకపు ఎన్కౌంటర్ అని మావోయిస్టు పార్టీ ఆరోపించింది..దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. "హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్ర హింసలు పెట్టి చంపేశారు.. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారు..

అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లారు.. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారు.. వారం రోజులపాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్ర పోలీసులు చంపేశారు.. హిడ్మా, శంకర్ల ఎన్కౌంటర్ పై సమగ్ర దర్యాప్తు చేయాలి..అని లేఖలో డిమాండ్ చేశారు.

## ఢిల్లీనాలుగో రోజు పార్లమెంట్ సమావేశాలు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

వాయుకాలుష్యానికి వ్యతిరేకంగా విపక్షాల ఆందోళన ఉ.10 గంటలకు పార్లమెంట్‌లో ఇండి కూటమి నేతల సమావేశం పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైచర్చ

## డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని సందర్శించిన గిరిజన విద్యార్థి సంఘం నాయకులు

**జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ అనిల్ నాయక్, ఎల్ హెచ్. పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ కుమార్ నాయక్**



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని గురువారం గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ అనిల్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ కుమార్ నాయక్ సందర్శించారు. యూనివర్సిటీలో అధ్యాపకుల కొరత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి గృహాల పరిస్థితులను సమీక్షిస్తూ సంబంధిత అధికారులతో చర్చించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలంటూ మెమోరాండం అందజేశారు. సీఎం పర్యటనను విజయవంతం చేసినందుకు ప్రిన్సిపల్ జగన్‌ను వారు అభినందించారు. ఈ సందర్శనలో నాయకులు విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలని కోరుతూ యూనివర్సిటీ అధికారులు వద్ద తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## పసర గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి భూక్య సుమలత ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

భూక్య సుమలత బంతి గుర్తుకే మన అమూల్యమైన ఓటు వేసి పసర గ్రామాభివృద్ధికి దోహదపడాలని ప్రజలను కోరారు.

పసర గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్య తనకు తెలుసని, ఇప్పటికే గ్రామంలో చాలా సీసీ రోడ్లు ఇచ్చాం...

ఇంకా ఎనబైకి పైగా సీసీ రోడ్లు ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోయాయి...

ఎనబై సీసీ రోడ్లకు ప్రభుత్వం యొక్క ఆదేశాలు జారీ చేశాం...

ఎలక్షన్ కోడ్ లేకపోతే రోడ్లు ప్రారంభమయ్యేవి...

ఇప్పటికే నాలుగు కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది...

నేను మంత్రి అయిన రెండు సంవత్సరాల కాలంలోనే పసర గ్రామానికి నాలుగు కోట్ల నిధులు ఇవ్వడం జరిగింది...

పసర గ్రామపంచాయితీకి ఇంకో నాలుగు కోట్లు అయిన ఇస్తా...

గ్రామ పంచాయతీ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భూక్యా సుమలత ని గెలిపించాలని కోరారు

కాంగ్రెస్ పార్టీ విధి, విధానాలు నచ్చి బి.ఆర్.ఎస్.పార్టీ పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు...

బి.ఆర్.ఎస్.పార్టీ నాయకు బూర సురేందర్ గౌడ్ తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది..

వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

పసర అంటే నాకు ప్రత్యేక అభిమానం అని, పసర ప్రజలందరూ నా బంధువులు...

కుల, మతాలు లేకుండా ఒకే కుటుంబం వ్యక్తులుగా ఉన్న పసర ప్రజలంటే నాకు చాలా అభిమానం

బుధవారం రోజున గోవిందరావుపేట మండల పసర గ్రామంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ %శ్రీ% ఆధ్వర్యంలో పసర నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క విచ్చేసి బి.ఆర్.ఎస్.పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బూర సురేందర్ గౌడ్. తన అనుచర గణానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పసర గ్రామం అంటే తనకు ఎంతో అభిమానం అని, కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా అందరినీ సమంగా చూస్తుందని భూక్య సుమలత కి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తూ సర్పంచి అభ్యర్థిగా ఎంచుకోవడం జరిగింది అని, అలాగే పసర గ్రామ పంచాయతీకి ఇప్పటికే నాలుగు కోట్లతో సీసీ రోడ్లు మంజూరు చేశాం అని, ఇంకా ఎనబై రోడ్లు ఎన్నికల కోడ్ వల్ల ఆగిందని, లేకపోతే ఇప్పటికే పసర గ్రామంలో ప్రతి వీధి సీసీ రోడ్డుతో కళకళలాడేదని, కావున పసర కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలత ని ప్రజలందరూ ఆదరించి, ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పసర గ్రామం అంటే చౌరస్తా అంటే నాలుగు మండలాల కూడలి అన్నట్లు అందుకే పసర గ్రామం మీద ఇంకొద్దిగా దృష్టి పెడుతున్నానని, ఇంకా నాలుగు కోట్లు అయిన ఇచ్చి పసర గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు ములుగు నియోజకవర్గానికి 5000 తీసుకువచ్చానని, ఇంకా తీసుకువచ్చి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇప్పటికే రెండు సార్లు సర్పంచ పదవి కోసం ఎన్నికల్లో నిలబడి ఓటమి చవి చూసి నష్టపోయింది అని, అయిన కూడా ప్రజలకు సేవ చేయాలనే ధృడ సంకల్పంతో మూడవ సారి బరిలో నిలిచింది అని, కాబట్టి ప్రజలందరూ ఒకసారి ఆలోచించి అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ వైపు నిలబడి కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి భూక్య సుమలత. బంతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుకు దాసరి సుధాకర్, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి తో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 04**

తెలంగాణ పల్లెల్లో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ గట్టి పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తుంది, మొన్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏ స్థాయిలో అయితే అందరూ కలిసికట్టుగా పనిచేశారో అదే స్థాయిలో పల్లెల్లో ఎమ్మెల్యేలు రిజల్ట్ తీసుకురావాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రతి ఎమ్మెల్యేకు టార్గెట్లు కూడా ఫిక్స్ చేశారు. అందుకే ఎమ్మెల్యేలతో పాటు లోకల్ లీడర్లు కూడా పల్లెల్లోనే మకాం వేసి అక్కడే ఉంటున్నారు. గ్రామాల్లో పార్టీ తరపున ఒకే అభ్యర్థి నిలబడేలా ప్లాన్ చేస్తున్నారు. ఇద్దరు ముగ్గురు నిలబడితే పార్టీకి మైనస్ కాబట్టి అలా జరగకుండా ఒప్పిస్తున్నారు. వీరికి తోడు ఇప్పుడు కొత్తగా డిసిసి అధ్యక్షులు కూడా తోడయ్యారు. కొత్తగా పదవులు వచ్చిన వారు ఎలాగూ హుషారుగా పనిచేస్తారని తెలిసిందే కదా. అందుకే డిసిసి అధ్యక్షులు కూడా గ్రామాల్లో తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ తమ అభ్యర్థులకు ఓట్లు వేసేల ప్రత్యేక హామీలు కూడా ఇప్పిస్తున్నారు. సరిగా పనిచేయని డిసిసి అధ్యక్షులు పదవులు పోతాయని ఇప్పటికే మీనాక్షి నటరాజన్ తేల్చి చెప్పారు. ఆమె ఆదేశాలతో డిసిసి అధ్యక్షులు బాగానే కష్టపడుతున్నారు. సర్పంచ్ ఎన్నికలను కాంగ్రెస్ తీసుకున్నంత సీరియస్ గా బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీలు తీసుకోవట్లేదని తెలుస్తోంది. అందుకే కేటీఆర్ ఈ ఎన్నికలపై పెద్దగా రెస్పాండ్ కావట్లేదు.




లోకల్ గా ఉన్న పార్టీ జిల్లాల అధ్యక్షులకే బాధ్యతలు వదిలేసి ఊరుకున్నారు. బిఆర్ఎస్ నుంచి ఇద్దరు ముగ్గురు ఒకే గ్రామంలో పోటీ చేస్తున్నా సరే ఎవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. ఎవరు గెలిచినా మనవాళ్లే కదా అన్నట్టు లైట్ తీసుకుంటున్నారు. అటు బిజెపికి లోకల్ గా పెద్దగా అభ్యర్థులు కూడా లేరు. అందుకే ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎక్కడా కనిపించట్లేదు. ఇదే అదునుగా కాంగ్రెస్ పట్టు బిగించేందుకు సిద్ధమవు తోంది. మరి కాంగ్రెస్ ఆశించినట్టు ఎక్కువ స్థానాలు గెలిచే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. చూద్దాం మరి ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయో? వేచి చూడాలి మరి!.

## ప్రముఖ దిగ్గజ ఫిలిం నిర్మాత శరవణన్ కన్నుమూత!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 04**

ప్రముఖ దిగ్గజ సినీ నిర్మాత ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత శరవణన్, ఈరోజు ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం తుదిచి శ్వాస విడిచారు ఆయన మరణానికి వృద్ధాప్య సమస్యలే కారణమని తెలుస్తుంది, ఏవీఎం బ్యానర్‌పై 176 చిత్రాలు నిర్మించిన ఘనత ఆయనదే రజనీకాంత్, కమల్ హాసన్ వంటి అగ్రతారలతో సినిమాలు నిర్మించారు.ఆయన మరణంతో తమిళ, తెలుగు చిత్ర పరిశ్రమలు దిగ్భ్రాం తికి లోనయ్యాయి.ఏవీఎం ప్రొడక్షన్స్ వ్యవస్థాపకుడు ఏవీ మేయప్పన్ కుమారుడైన శరవణన్, తండ్రి మరణానంతరం నిర్మాణ సంస్థ బాధ్యతలను స్వీకరించి విజయవంతంగా ముందుకు నడిపించారు. ఎంజీఆర్, శివాజీ గణేశన్ నుంచి రజనీకాంత్, కమల్ హాసన్ వంటి అగ్రశ్రేణి నటులతో ఎన్నో ప్రతిష్ఠాత్మక చిత్రాలను నిర్మించారు. ఏవీఎం బ్యానర్‌పై వివిధ భాషల్లో సుమారు 176 సినిమాలను ఆయన నిర్మించారు. తెలుగులో "సంసారం ఒక చదరంగం,లీడర్,జెమినీ" వంటి హిట్ చిత్రాలతో పాటు తమిళంలో "శివాజీ", "మెరుపు కలలు" వంటి బ్లాక్‌బస్టర్‌లను ఆయన అందించారు. సినిమాలే కాకుండా తెలుగు, తమిళం,





మలయాళంలో పలు సీరియళ్లను కూడా నిర్మించారు. 2014లో వచ్చిన ఇదు వుమ్ కదాందు పోగుమ్" ఈ బ్యానర్‌లో వచ్చిన చివరి చిత్రం. ఆ తర్వాత 2022లో అరుణ్ విజయ్ హీరోగా తమిళ్ రాకర్స్" అనే వెబ్‌సిరీస్‌ను నిర్మించారు.శరవణన్ కుమారుడు ఎంఎస్ గుహన్ కూడా నిర్మాతగా కొనసాగుతున్నారు. శరవణన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, నటీనటులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## కలెక్టరేట్ వద్ద నేడు విఆర్ఎల ధర్నా

పెదకూరపాడు : తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తం పిలుపులో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా చేస్తామని వీఆర్ఏల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ చెప్పారు. ఈ మేరరకు విఆర్ఎలతో కలిసి తహశీల్దార్ ధనలక్ష్మికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బందగీ సాహెబ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్న వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటీ పరిష్కారం చేయలేదన్నారు. తెలంగాణలో విఆర్ఎలకు పేస్కేల్ అమలు చేస్తుండగా ఇక్కడ మాత్రం 8 ఏళ్లుగా జీతాలు పెరగలేదని, అక్రమ డ్యూటీలు చేయిస్తున్నారని, పమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. ఏళ్ల తరబడి నామినీలుగా కనిపిస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం లేదన్నారు. అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ శాతాన్ని 70 శాతానికి పెంచాలన్నారు.

## ఎ హెచ్ ఎస్ చీపురుగూడెం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఐటిడిఏ ఏసిఎంఓ రమేష్

**ఉద్దీపకం వర్క్ బుక్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**

**పదవ తరగతిలో వంద శాతం ఫలితాలకు కృషి చేయాలి**





**నివాస్ న్యూస్ దమ్మపేట**

దమ్మపేట మండలంలోని చీపురుగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఐటిడిఏ ప్రాజెక్ట్ మానిటరింగ్ సెల్ ఏసిఎంఓ రమేష్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరో తరగతి ఇంగ్లీష్, గణితం ఉద్దీపకం వర్క్‌బుక్స్, రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి,ఇంగ్లీష్ ఉద్దీపకం వర్క్‌బుక్స్ బోధించడం వంటి అంశాలను గమనించారు. తర్వాత హెచ్ ఎం మరియు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి పై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఉద్దీపకం వర్క్‌బుక్ రూపకల్పనలో ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఎఎస్ చేసిన కృషి ఎంతో ఉందని, ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా గుణాత్మకంగా అమలు చేయాలని సూచించారు. అకాడమిక్ రికార్డులు సమయానికి అప్డేట్ చేయాలని ఆదేశించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా యాక్షన్ ప్లాన్‌పై చర్చించిన ఏసిఎంఓ, ఎస్ఏ – 1 ఫలితాల ఆధారంగా విద్యార్థులను గ్రేడ్‌ల వారీగా విభజించి, ఉపాధ్యాయులు దత్తత తీసుకుని ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని సూచించారు. పదో తరగతిలో శాతం ఫలితాల కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అకాడమిక్ అంశాలపై సంపూర్ణ సమీక్ష జరిపిన అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టరయ్యేలోపే సర్పంచి అవుదామని.. వైద్య విద్యార్థిని నామినేషన్



**వరంగల్, నివాస్ న్యూస్ డిసెంబర్ 04**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం ఏటిగడ్డ శాఖాపూర్ గ్రామపంచాయతీ సర్పంచి స్థానానికి.. వైద్యవిద్యార్థిని కె.ఎన్.నిఖిత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.

## జిపిఎస్ బొల్లిగట్టుల్ పాఠశాలను సందర్శించిన ఐటిడిఏ ఏసిఎంఓ కీసరి రమేష్



**నివాస్ న్యూస్ దమ్మపేట**

దమ్మపేట మండలం బొల్లిగట్టు జిపిఎస్ పాఠశాలను ఐటిడిఏ ప్రాజెక్టు మానిటరింగ్ సెల్ ఏసిఎంఓ రమేష్ సందర్శించారు. తెలుగు,ఇంగ్లీష్,గణితం విషయాల్లో విద్యార్థుల ప్రగతిని అంచనా వేసి వారి ప్రతిస్పందనలను పరిశీలించారు. ఉద్దీపకం కార్యక్రమం అమలు ఎలా జరుగుతోందో పరిశీలించారు. విద్యార్థుల ఆంగ్లము మరియు గణిత సామర్థ్యాలను పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులకు ఉద్దీపకం మరియు విద్యాబోధన మరియు అకడమిక్ పై పలు సూచనలు అందించారు.

## శారదానికేతనం మరో వెయ్యేళ్లు కొనసాగాలి

గుంటూరు : నూరేళ్ల చరిత్రగల శ్రీశారదా నికేతనంలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థినుల భవిష్యత్తు గురించి ప్రభుత్వాలు, నగర పెద్దలు ఆలోచించి మరో వెయ్యేళ్లపాటు కొనసాగేలా చర్యలు చేపట్టాలని సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ పిలుపునిచ్చారు. గురువారం బ్రాడీపేటలోని శారదానికేతనం ప్రాంగణంలోని ఉన్నవ లక్ష్మీనారాయణ 148వ జయంతిని పురస్కరించుకొని అమరావతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మాలపల్లి' నవలా దినోత్సవానికి జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మా ధనుంజయరెడ్డి అధ్యక్షత వహించారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ ఆనాటి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులకు అద్దంపట్టేలా మాలపల్లి నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రచించారన్నారు. ఆ రోజుల్లో ఉన్నతమైన ఆశయాలతో ఉన్నవ దంపతులు స్థాపించిన శ్రీ శారదానికేతనం భావితరాలకు కూడా సేవలందించేలా ప్రభుత్వాలు, సేవా తత్పరులు సహకారం అందించాలని కోరారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఉన్నవ లక్ష్మీనారాయణ ఒక మహర్షి అని, 103 ఏళ్ల క్రితమే నాటి సమాజంలో వేళ్లూనుకున్న రుగ్మతులను, లోపాలను స్పృశిస్తూ తన నవలకు మాలపల్లి అని పేరు పెట్టడం సాహసమని చెప్పారు. గాంధీ మార్గదర్శకాలతో రామదాసు పాత్రను తీర్చిదిద్ది, సంఘ సంస్కరణకు పునాదులు వేశారన్నారు.

## అయ్యప్ప భక్తులు ఫ్లైట్ ఏర్పాటు చేయాలని డిమాండ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టి శబరిమలకు బయలుదేరిన భక్తులు నిరీక్షించేలా చేయడం సరికాదని ప్రత్యామ్నాయ ఫ్లైట్ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

## పుష్ప 2 తొక్కిసలాట ఘటన..


**కన్నీళ్లు పెట్టిస్తున్న శ్రీతేజ్ తండ్రి మాటలు..**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయింది. 10 ఏళ్ల ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలపాలయ్యాడు. నిన్నటితో(బుధవారం)తో ప్రమాదం జరిగి ఏడాది పూర్తయింది. ప్రమాదం జరిగి సంవత్సరం అయినా కూడా శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. ఇప్పటికీ మాట్లాడలేకుండా.. నడవలేకుండా ఉన్నాడు. కొడుకు ఆరోగ్య పరిస్థితిపై శ్రీతేజ్ తండ్రి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పరిస్థితి గురించి చెబుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆయన మాట్లాడుతూ... 'నా భార్యను కోల్పోయి ఏడాది అయింది. శ్రీ తేజ్‌కు గత నాలుగు నెలల నుంచి ఇంటి వద్దనే చికిత్స అందిస్తున్నాం. ఇంటి వద్ద చికిత్స కష్టతరంగా మారింది. ట్రీట్మెంట్ కోసం గత 15 రోజులుగా మళ్లీ రీహాబిలిటేషన్ సెంటర్‌కు తీసుకు వస్తున్నాము. అల్లు అర్జున్ మా బాబు శ్రీ తేజ్ వైద్య ఖర్చుల విషయంలో అన్ని విధాల సాయంగా ఉంటామని హామీ ఇచ్చారు. శ్రీ తేజ్ మాట్లాడటం లేదు... ఎవర్నీ గుర్తు పట్టడం లేదు. అమ్మ ఏదీ అని ఒక్కోసారి మా పాప అడుగుతూ ఉంది. ఆ సమయంలో వేరొక విషయాలు చెప్పి డైవర్ట్ చేస్తున్నాం. శ్రీ తేజ కోలుకోకపోవడంతో ఉద్యోగం మానేశా. ఎప్పుడు కోలుకుంటాడో డాక్టర్లు చెప్పడం లేదు. భార్య దక్కలేదు.. కనీసం కుమారుడినైనా కాపాడుకోవాలని భావిస్తున్నాం. పెరిగిన ఖర్చులు కూడా భరిస్తామని అల్లు అర్జున్ హామీ ఇచ్చారు' అని అన్నారు. కాగా, శ్రీ తేజ్ ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం గతంలో అల్లు అర్జున్, అల్లు అరవింద్ 75 లక్షల రూపాయలు సాయం చేశారు. అంతేకాదు.. భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవటానికి 2 కోట్ల రూపాయలు అకౌంట్‌లో డిపాజిట్ చేసినట్లు నిర్మాత దిల్ రాజు తెలిపారు.

## ఒక్కరు కూడా లేని ఎస్టీ మహిళకు సర్పంచ్ రిజర్వేషన్




**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ అవ్వడం, ఆ గ్రామంలో ఒక్క ఎస్టీ మహిళ కూడా లేకపోవడంతో ఒక్క నామినేషన్ కూడా వేయలేదు నల్గొండ జిల్లా అనుముల మండలం పేరూరు గ్రామంలో సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ చేసిన ప్రభుత్వం అయితే గ్రామంలో ఎస్టీ మహిళ ఎవరు లేకపోవడంతో, ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు ఎనిమిది వార్డుల్లో నాలుగు వార్డులు ఎస్టీలకు కేటాయించడంతో, ఎన్నికలను బహిష్కరించిన అన్ని పార్టీల నేతలు

## ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి : రైతుసంఘం

పెదనందిపాడు : ధాన్యం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రమైన కాకుమానులో నాయకులు గురువారం పర్యటించి, వరి ధాన్యాన్ని, రైతులు ఆరబోసిన కల్లాల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర బస్తా రూ.1792 ఉందని, తేమశాతం అధికంగా ఉందనే సాకుతో ధాన్యాన్ని కొనేందుకు ప్రభుత్వం విముఖత చూపుతుండడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు రూ.1300కు తెగనమ్ముకుంటున్నారని అన్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ఎప్పుడు వర్షం పడి ధాన్యం తడిసిపోతుందోనని భయపడి రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. మొదట్లో రూ.1400కు కొన్న వ్యాపారస్తులు ప్రస్తుతం రూ.1300కే కొంటున్నారని చెప్పారు.

## పదేళ్లు నేనే సీఎం అన్న రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ద్వారా అభినందనలు కొలిపాక శ్రీనివాస్





**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

బోడుప్పల్ మేడ్చల్ జిల్లా తెలంగాణ పది ఏళ్ళు నేనే? సిఎం అన్న రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ఐ పార్టీ ద్వారా అభినందనల తెలంగాణ లో తెరాస నియంత పాలన ను ఎదురించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ఐ పార్టీ నీ గెలిపించిన రేవంత్ రెడ్డి దేశం లోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గం ఇన మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ నుండి ఎంపీ గా గెలిచి కాంగ్రెస్ ఐ పార్టీ సీనియర్ నాయకులుఐన పీసీసీ అధ్యక్షులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సీనియర్ సిన్సియర్ కాంగ్రెస్ ఐ పార్టీ నాయకులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లాంటి సీనియర్ లను తెరాస పార్టీ లోపోయిన గడ్డం వినోద్ మరియు ఖమ్మం మాజి ఎంపీ ప్రముఖ పారిశ్రామిక వేత్త పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు విశాఖ ఇండస్ట్రీస్ ఎండీ మాజి ఎంపీ డాక్టర్ వివేకానంద లు రేవంత్ రెడ్డి పార్టీ పటిష్టత పై రేవంత్ రెడ్డి.కి పూర్తి మద్దత్తు ద్వారా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఐ పార్టీ నీ అధికారం లో తెచ్చిన విషయం పై సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ బోడుప్పల్ నేత గా రేవంత్ రెడ్డి సైన్యం జాతీయ ప్రధాన కార్యదర్శి గా రేవంత్ రెడ్డి నాయకత్వం లో సిట్టింగ్ తెరాస సీట్లు ఐన కాంటోన్మెంట్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ఐ పార్టీ గెలవడం ద్వారా ను తెలంగాణ లోని మెజారిటీ శాతం అత్యధికముగా ఉన్న బీసీ లకి 42%రిజర్వేషన్ లో బీజేపీ పార్టీ కాంగ్రెస్ ఐ కి వస్తున్న ప్రజా ధరణ పై ఈర్ష్య తో 42%బీసీ లకి బిల్లు మంజూరు చేయక పోతే? రేవంత్ రెడ్డి సార్ పార్టీ పరంగా బీసీ లకి 42%రిజర్వేషన్ పై హామీ పై ఈ నెల హైదరాబాద్ లో జరిగే గ్లోబల్ సుమ్మిట్ కి సిఎం. రేవంత్ రెడ్డి ఈ గ్లోబల్ సమ్మిట్ కి ప్రధాని మోడీ ని పిలిచి తను రాజకీయ రంగం లో హీరో గాగుర్తింపు పై పదేళ్లు నా సారధ్యం లోనే తెలంగాణ లో కాంగ్రెస్ ఐ సర్కార్ అన్న శ్రీ రేవంత్ రెడ్డి సార్ కి తప్పక మద్దత్తు ను ప్రజలు ఇవ్వడం పై 2023డిసెంబర్ 7న సిఎం గా పరిపాలన చేసి న రేవంత్ రెడ్డి ప్రజా పాలన దినోత్సవం పై రేవంత్ రెడ్డి హయాంలో నే తెలంగాణ బంగారు తెలంగాణ పై నేడు మంత్రి వర్గం లో హెూమ్ శాఖ మంత్రి మున్సిపల్ శాఖ మంత్రి పదవులు ఖాళీ పై సిఎం త్వరగా మంత్రి మండలి భర్తీ చెయ్యాలి అని తెలంగాణలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో ఏడు కి ఏడు కాంగ్రెస్ ఐ పార్టీ సీట్లు ఎం.ఎల్.ఏ స్థానాలు గెలిపించిన చెన్నూర్ ఎం.ఎల్.ఎ.డాక్టర్ గడ్డం వివేకానంద సార్ కి తెలంగాణ లో ఉప ముఖ్యమంత్రి పదవి నీ (తెలంగాణ వైద్యఆరోగ్యశాఖ మంత్రి గా)ఎంపిక పై కాంగ్రెస్ ఐ పార్టీ నీ అధికారం లోకి తెచ్చి నేడు దేశం లో నే కాంగ్రెస్ ఐ పార్టీ హవా పెంచిన శ్రీ రేవంత్ రెడ్డి 2038వరకు తెలంగాణ సిఎం గాఉండాలి అని ఆ భగవంతుడు నీ (నేడు దత్తాత్రేయ జన్మదిన సందర్భంగా వేడుకుంటు )సిఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి శుభాకాంక్షలు చెపుతున్న జై రేవంత్ రెడ్డిజై జై బోడుప్పల్ జై జై జై కాంగ్రెస్ మీ కొలిపాక శ్రీనివాస్ బోడుప్పల్ మేడ్చల్ జిల్లా రేవంత్ రెడ్డి సైన్యం జాతీయ ప్రధానకార్యదర్శి రేవంత్ by సైన్యంజాతీయ ప్రధానకార్యదర్శి 7601044470 @kolipaka ksr (x)

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 4

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు.ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు.ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్,




ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు..

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ కీలక లేఖ

**హైదరాబాద్, నివాస్ న్యూస్**

డిసెంబర్ 4 మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో




స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు..

# అసైండ్ భూములకు అప్పగింత





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ మంత్రివర్గం అసైన్డ్ చట్ట సవరణకు ఆమోదం తెలిపింది. తమ భూములను ఈ చట్ట సవరణ ద్వారా రైతులు లీజుకు ఇచ్చుకోవచ్చని, లీజు ద్వారా 30 నుంచి 40 వేలు పొందవచ్చని రైతాంగాన్ని తన మాయ మాటలతో ప్రభుత్వం మభ్యపెడుతుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు కూటమి ప్రభుత్వం అసైన్డ్ భూములు కేటాయించనుంది. ఆయా కంపెనీలు రాష్ట్రానికి రావడానికి ఆసక్తి చూపడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా మంత్రివర్గం ప్రకటించింది. ప్రైవేట్ కంపెనీలకు లీజుకు ఇచ్చేందుకు 26,43,500 ఎకరాలను గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేసే రూరల్ బోర్డు ద్వారా నెడ్ క్యాప్ లీజు ప్రక్రియ జరుగుతుంది. ఇప్పటికే పరిశ్రమలు నెలకొల్పిన వారు, విస్తరణ అవసరాలకు భూములు తీసుకోవచ్చని తెలియజేసింది. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాల్లోనూ కంపెనీలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చు. కంపెనీలు ప్రైవేట్ భూములను లీజుకు తీసుకొని ఉంటే, ఆ భూయజమానులు ప్రయోజనం పొందేలా విధివిధానాలు రూపొందించారు. లీజు కింద అసైన్డ్ రైతుల పొందినట్లే ఏడాదికి లీజు డబ్బులు పొందవచ్చు.

కౌలుకు ఇచ్చిన రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నిబంధనల్లో పేర్కొన్నారు. దీని వల్ల రైతుకు నికర ఆదాయం వస్తుందని చెప్పటమంటే, రైతులను మోసగించడమే అవుతుంది. అధికారం చేతులు మారక ముందు నుంచి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన వ్యవసాయ కూలీలు(వీరిలో ఎక్కువ మంది దళితులు ఉన్నారు), పేద రైతులు బంజరు, పోరంబోకు భూములు, సముద్ర తీర బంజరు భూములు ఆక్రమించుకుని సాగుచేసుకుంటున్నారు.

ఈ భూములకు పట్టాలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కూలీ సంఘాలు అనేక ఆందోళనల ఫలితంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం భూముల కుడి– పట్టాలు ఇవ్వటం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన కొన్ని భూములు వెంటనే సేద్యానికి అనుకూలంగా లేకపోవడంతో అలాంటి భూములు అన్యాక్రాంతమయ్యాయి. భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం బలంగా ముందుకు రావడంతో ఆనాటి ప్రభుత్వం 9/1977లో అసైన్డ్ చట్టం చేయడం జరిగింది. ఈ చట్టంలో అసైన్డ్ భూములు అమ్మటం, కొనటం నేరం. అలా చేసిన వారు శిక్షలకు గురౌతారు.

సెజ్లకు కట్టబెట్టే చర్యలు..

అన్యాక్రాంతమైన భూమి తిరిగి గుర్తించటానికి ఇవ్వటంబీ అలాకాని పక్షంలో అర్హులైన మరో లబ్దిదారునికివ్వాలి. ఈ చట్టంచేసిన తర్వాత కూడా కొందరు బడాబాబులు అసైన్డ్ భూములు కబ్జా చేయటం జరిగింది. 2002లో అసైన్డ్ భూములు అమ్ముకోవటానికి అవకాశం కల్పిస్తూ జీవో తీసుకువచ్చే ప్రయత్నం చేయగా తీవ్ర వ్యతిరేకత వల్ల ఉపసంహరించుకుంది.

అసైన్డ్ ఉన్నా భూములు కబ్జా అవుతున్నాబీ దాన్ని నివారించకుండా రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం అసైన్డ్ చట్టాన్ని సవరిస్తూ 2006లో ఆర్డినెన్స్‌ను జారీ చేసి శాసనసభ ద్వారా ఆమోదించింది. చట్టంలోని 4వ సెక్షన్ బీ క్లాజు సవరణ ద్వారా అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకుని తిరిగి పేదలకే ఇవ్వాలనే నిబంధన నుంచి మినహాయింపు పొంది అమ్మే హక్కు, ఇష్టమైన వారికి ఇచ్చే అధికారం ప్రభుత్వం పొందింది. ఈ చట్ట సవరణ పేదలను భూములకు దూరం చేయడమే కాకుండా సెజ్లకు కట్టబెట్టే చర్యలుతీసుకుంది.

కూటమి ప్రభుత్వం అసైన్డ్ భూముల లెక్కలు తేల్చేందుకు జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తూ రెవిన్యూ శాఖ ఉత్తర్వులను జారీచేసింది. ఆ మేరకు రెవిన్యూ ప్రత్యేక కార్యదర్శి, ఏపీల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ జీవో 104ను జారీచేశారు. ఈ జిల్లా కమిటీకి ఇన్చార్జ్ మంత్రి చైర్మన్‌గా ఉంటారు. జిల్లాకు చెందిన మంత్రులు సభ్యులుగా, జిల్లా కలెక్టర్ కన్వీనర్గా ఉంటారు. ఈ క్రమంలో నిషేదిత 22 ఏ జాబితా నుంచి తొలగించిన భూములు 13,59,000 ఎకరాలు ఉన్నాయనిబీ ఇందులో 13,57,000 లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం వెరిఫై చేసిందని చెబుతున్నారు.

విరుద్ధంగా కూటమి ప్రభుత్వం.

నిషేదిత 22 ఏ భూములంటే ప్రభుత్వ యాజమాన్యం, చట్టపరమైన వివాదాలు, సీలింగ్ పరిమితుల కారణాల వల్ల రిజిస్ట్రేషన్ కాకుండా నిషేధించబడిన భూములు. ఈ భూములు అమ్మడం, కొనడం, రుణం కోసం తనఖా పెట్టడం సాధ్యం కాదు. ఇవి రిజిస్ట్రేషన్ చేయబడవు. అలాంటి భూములను నిషేధం నుంచి తొలగించి వాటిని లీజుకు ఇచ్చుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది.

అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైతే, ఆ భూములు తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకే పంపిణీ చేయాలి. కానీ కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధమైన చర్యలు తీసుకుంది. అన్యాక్రాంతం పేరుతో అసైన్డ్ భూములను, నిషేధం నుంచి తొలగించిన 22 ఏ భూములు 13.59,000 ఎకరాలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నది. కార్పొరేట్లకు ఆ భూములను 99 సంవత్సరాల లీజుకు ఇవ్వటం అంటే, శాశ్వతంగా భూములు వారికి కట్టబెట్టటమేబీ తమ భూములకు పేదలను దూరంచేసి వారిని కూలీలుగా మార్చడమే అవుతుంది.

గతంలో చంద్రబాబు ప్రోద్బలంతో కుప్పంలో కాంట్రాక్ట్ వ్యవసాయానికి భూములు ఇచ్చిన రైతులకు వచ్చిన చేదు అనుభవాలు ఇంకా వారిని వెంటాడుతూనే ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో సాగుకు యోగ్యమైన భూమికోటి, లక్షఎకరాలు. రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 37% ఉంది. సాగు యోగ్యం కాని భూమి మూడు లక్షల ఎకరాలు ఉంది. సాగు భూమి సేద్యం చేసే వారికి చెందాలి. దీనికి విరుద్ధంగా సేద్యం చేయని పరాన్నబుక్కులైన భూస్వాముల వద్ద దేశంలో, రాష్ట్రంలో భూమి బంధించబడి ఉంది.

1973లో చేసిన భూసంస్కరణల చట్టం ద్వారా మిగులు భూమి 18 లక్షల ఎకరాలు. దాన్ని కుదింపులతో 7.9 లక్షలుగా తేల్చారు. అందులో 6.46 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని 5.92 లక్షల ఎకరాలను 4 లక్షల, 79 వేల మందికి పంపిణీ చేసినట్టుగా పాలకులు లెక్కలు చెబుతున్నారు. దీన్ని గమనిస్తే భూసంస్కరణల చట్టం ఎంత బూటకంగా అమలు జరిగిందో తెలుస్తున్నది.

చంద్రబాబు నాయుడు భూసంస్కరణలకు, చిన్న రైతుల వ్యవసాయానికి వ్యతిరేకం. వ్యవసాయం దండగని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. దాన్ని ఆచరణలో పెట్టటానికే లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలు అమలు చేస్తున్నారు. ఆ విధంగా రాష్ట్రంలో కార్పొరేట్, కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ముమ్మరం చేయిస్తున్నారు.

లీజుకు తీసుకున్న భూముల్లో తమ ఇష్టం వచ్చిన పంటలను కార్పొరేట్లు పండిస్తారు. ఫలితంగా ఆహార పంటల కొరత ఏర్పడుతుంది. ఏ దేశమైనా, రాష్ట్రమైనా భూసంస్కరణలు అమలు జరపకుండా పారిశ్రామిక అభివృద్ధిని సాధించలేవు. రాష్ట్రంలో భూసంస్కరణల అమలు బూటకంగా మారి పేదలకు భూమిదక్కలేదు. భూ సంబంధాల్లో మౌలికమైన మార్పులు రాలేదు. పాలక ప్రభుత్వాలు పేదలకు భూములు పంచకుండా, అసైన్డ్ భూములు, నిషేధిత భూములుబీ చిన్న, సన్నకారు రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధాలు అమలు చేస్తున్నది. కార్పొరేట్ సంస్థలకు భూములు కట్టబెట్టే రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములు, నిషేధిత 22 ఏ భూములు, మిగులు భూములు, అటవీ బంజరు భూములు పేదలకు పంపిణీ చేయాలని గ్రామీణ పేదలు, పేద రైతులు ఉద్యమించాలి.

## ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం : తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక్క

**ములుగు నివాస్ న్యూస్**

డిసెంబర్ 4ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమనిజిల్లా మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోశయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని



తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.

## "నా భార్యను గెలిపిస్తే ఫ్రీగా కటింగ్, షేవింగ్"







**సిద్దిపేట, జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రఘోత్తంపల్లిలో వార్డు స్థానానికి పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి భర్త విచిత్ర హామీ "నా భార్యను వార్డు మెంబర్ గా గెలిపిస్తే నా వార్డు పరిధిలోని పురుషులందరికీ ఐదేళ్లపాటు ఉచితంగా కటింగ్, షేవింగ్ చేస్తా. అలాగే వార్డును అభివృద్ధి చేస్తా"

## రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్ పై ఏసీబీ సోదాలు

**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

ఆదాయానికి మించి ఆస్తుల కేసులో శ్రీనివాస్ ఇండ్లలో సోదాలు రంగారెడ్డి జిల్లాలో ఆరు చోట్ల సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు ల్యాండ్ రికార్డ్స్ ఏడిగా పెద్ద ఎత్తున అక్రమాస్తులు సంపాదించినట్లు గుర్తింపు మహబూబ్ నగర్ లో ఒక రైస్ మిల్లును కూడా గుర్తించిన అధికారులు పలుచోట్ల షెల్ కంపెనీల పేరుతో వ్యాపారాలు చేస్తున్నట్లు గుర్తింపు రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంతో పాటు గచ్చిబౌలి లోని మై హెూమ్ భుజా లో ఉన్న శ్రీనివాస్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు.



## నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే వైఫై, టీవీ ఛానల్స్ ఫ్రీ!




**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

తమను సర్పంచ్ గెలిపిస్తే ప్రతి ఇంటికి వైఫై, ఐదేళ్లు టీవీ ఛానల్స్ పెట్టిస్తానని హామీ ఇచ్చిన ఘటన ములుగు జిల్లా ఏటూరునాగారంలో జరిగింది. బిజెపి. బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ధనలక్ష్మి భర్త చక్రవర్తి పై హామీలతో కూడిన బాండ్ రాసిచ్చారు. పంచాయతీ ఫండ్ ప్రతి రూపాయి ఖర్చు గ్రామస్థులకు తెలియజేస్తానని పేర్కొన్నారు. గోదావరి కరకట్ట లీకేజీలు అరికడతామని, సైడు కాలువలు, కోతుల బెడద నుంచి విముక్తి కలిగిస్తామన్నారు.

## పత్తి కొనుగోళ్ల నిబంధనలతో రైతులకు ఇక్కట్లు

గుంటూరు : కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోళ్లకు విధించిన నిబంధనలతో రైతులు, కౌలు రైతులకు శాపంగా మారాయని రైతుసంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజరుకుమార్ అన్నారు. బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో లేవని, ప్రైవేటు మిల్లుల్లో ఏర్పాటు చేశారని, మిల్లు దగ్గరికి వెళితే తేమ శాతం తప్పుగా చూపించటం, రకరకాల కొర్రీలు పెడుతుండటంతో మద్దతు ధర కంటే రూ.2వేలు తక్కువకే దళారులకు విక్రయించుకోవాల్సి వస్తోందని వివరించారు.


## అంతర్రాష్ట్ర బస్సులో పట్టుబడిన రూ.72 లక్షల నగదుఇద్దరు అరెస్టు



**ఏపీ/కేరళ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

కేరళ రాష్ట్ర కొట్టాయంలో అంతర్రాష్ట్ర బస్సులో లెక్కల్లో చూపని సుమారు రూ.72 లక్షల నగదును ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ, కేరళ మధ్య నడిచే అంతరాష్ట్ర బస్సులో ఈ డబ్బును గుర్తించారు. వీటిని తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం పండుగలు సహా కేరళలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మాదకద్రవ్యాలు, నల్లధనం అక్రమ రవాణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు ప్రారంభించారు. కొట్టాయంలోని కురవిలంగాడ్‌లో జరిగిన తనిఖీల్లో అధికారులు బస్సులోని ఒక బ్యాగ్‌లో దాచిన నగదు కట్టలను కనుగొన్నారు. మరింత అనుమానం రావడంతో ఇద్దరు ప్రయాణికులను తనిఖీ చేయగా.. వారి వద్ద మరింత నగదు ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.72లక్షలు ఉందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను ఏపీకి చెందిన షేక్ జాఫర్, షాషాస్‌గా గుర్తించారు. డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలను ఇద్దరూ సమర్పించలేకపోయారు. ఇద్దరు అనుమానితులను తదుపరి దర్యాప్తు కోసం ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. భారీగా పట్టుబడిన ఈ నగదు వెనుక హవాలా రాకెట్ ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల ఫోన్లను కూడా జప్తు చేశారు. ఈ నిధులను ఉగ్రవాద కార్యకలాపాల వినియోగం కోసం తరలిస్తున్నారా? లేక మరేదానికోసమా? అని తెలుసుకోవడానికి సైబర్ ఫోరెన్సిక్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులకు పట్టుబడకుండా ఉండేందుకు స్మగ్లర్లు అంతర్రాష్ట్ర బస్సులను ఎక్కువగా వినియోగిస్తుంటారు. చిన్న ప్రైవేట్ వాహనాల మాదిరిగా కాకుండా, బస్సులను తనిఖీల కోసం చాలా అరుదుగా ఆపివేస్తారు. ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుందని చాలా అరుదుగా మాత్రమే బస్సులను తనిఖీ చేస్తుంటారు. ఈ అవకాశాన్ని కొన్ని ముఠాలు అక్రమాల కోసం వాడుకుంటున్నాయి.

## తెలంగాణ పోలీస్ వెబ్సైట్లు హ్యాక్ చేసిన బెట్టింగ్ మాఫియా




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4**

సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ వెబ్ సైట్లు హ్యాక్ ఏకంగా పోలీస్ కమిషనరేట్ల వెబ్ సైట్లు హ్యాక్ చేసిన బెట్టింగ్ సైట్ల ముఠా పది రోజులుగా పనిచేయని సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ వెబ్ సైట్లు కమిషనరేట్ వెబ్ సైట్లు ఓపెన్ చేస్తే బెట్టింగ్ యాప్ వెబ్ సైట్లకు రీ–డైరెక్ట్ ప్రస్తుతం సర్వర్లను డౌన్ చేసిన ఐటీ విభాగం.

## హైదరాబాద్‌లో మరో దారుణ హత్య

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 4 హైదరాబాద్ – రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటాపూర్ ప్రాంతంలో జునైద్(30) అనే వ్యక్తిని కత్తులతో దారుణంగా పొడిచి హత్య చేసిన దుండగులు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లావాదేవీల కారణంగానే హత్య జరిగిందని అనుమానిస్తూ, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

